# గెలిపించండి.. అభివృద్ధి చేస్తా

**ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి.. ముమ్మరంగా సాగుతున్న ప్రచారం.. గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేయాలని విజ్ఞప్తి**

చర్లపల్లి, నవంబర్ 19 : ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి, పుక్కట్‌నగర్, ఎస్సీ బస్తీ, ముస్లిం బస్తీ, వెంకట్‌రెడ్డినగర్, మధుసూదన్‌రెడ్డినగర్, ఆఫీసర్స్ కాలనీ, చిన్న చర్లపల్లి , తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డితో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారని, కాలనీల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, జాండ్ల సత్తిరెడ్డి, తాళ్ల వెంకటేశ్‌గౌడ్, గిరిబాబు, సారా అనిల్, జాండ్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంకిరాల నర్సింహా, రాజేశ్ వంశరాజు, రెడ్డినాయక్, చల్లా వెంకటేశ్, కొమ్ము సురేశ్, సానెం రాజుగౌడ్, కొమ్ము రమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, కడియాల బాబు, కడియాల యాదగిరి, ఆనంద్‌రాజుగౌడ్, దర్శనం లక్ష్మయ్య, కడియాల అనిల్, మురళి, పాండు, సోమ య్యా, ముత్యాలు, వెంకట్‌రెడ్డి, నజీర్, పుష్పలత, నవనీత, సత్తెమ్మ, లలిత పాల్గొన్నారు.

*ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలో..*

ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ప్రచారంను ఉధృతం చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ పరిసర కాలనీల్లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేర్ మణెమ్మ, శోభారాణి, కందుల లక్ష్మీనారాయణ, రజితారెడ్డి, రాజేశ్వరితో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

*బీఆర్ఎస్ ప్రచారానికి మద్దతు ..*

చర్లపల్లి డివిజన్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ప్రచారంకు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని మధుసూదన్‌రెడ్డినగర్, ఆదర్శనగర్, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింట ప్రచారం నిర్వహిం చారు. ఉప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని , ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేశ్‌గౌడ్, కనకరాజుగౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, జాండ్ల సత్తిరెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, ధనుంజయ్యగౌడ్, కోటిరెడ్డి, కొమ్ము సురేశ్, సానెం రాజుగౌడ్, కొమ్ము రమేశ్, కడియాల యాదగిరి, లక్ష్మారెడ్డి, బుచ్చన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాఘవరెడ్డి, నర్సింహాగౌడ్, ఆనంద్‌రాజుగౌడ్, మురళి, పాండు, సోమయ్య, ముత్యాలు, వెంకట్‌రెడ్డి, నజీర్, పుష్పలత, నవనీత, సత్తెమ్మ, లలిత, రాధకృష్ణలతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..**

రామంతాపూర్, నవంబర్ 19 : ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిలుకానగర్ డివిజన్ ఆర్యవైశ్యుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశానికి ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ మద్దతు బండారి లక్ష్మారెడ్డికి ఉంటుందని ఆర్యవైశ్యులు ఏకగ్రీవ తీర్మానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌తోపాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్‌లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు, చిత్రంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు

- ఉప్పల్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించే బలమైన నాయకుడు బండారి లక్ష్మారెడ్డి అని నాచారం బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ అన్నారు. ఆదివారం ప్రచారంలో భాగంగా నాచారం, ఇందిరానగర్‌లో వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రానగర్, రాఘవేంద్రనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.
- హబ్సిగూడ డివిజన్‌లోని గుప్తాగార్డెన్‌లో రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , పసుల ప్రభాకర్‌రెడ్డి అపార్టుమెంట్ వాసులతో సమావేశం నిర్వహించారు. కారు గర్తుకు ఓటు వేయాలని అక్కడి వారికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బివిచారి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*రామంతాపూర్ డివిజన్‌లో..*

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్పని సంపత్‌కుమార్ తెలిపారు. ఆది వారం రామంతాపూర్ డివిజన్‌లోని ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించి.. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సైదులు మేస్త్రి, సుభాష్, రవి, యాదగిరిరెడ్డి, మురళి, కృష్ణవేణి, దుర్గా, తదితరులు పాల్గొన్నారు.

*మార్వాడీల మద్దతు బండారికే..*


చిలుకానగర్ మార్వాడీ సంఘంతో ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమావేశమైనారు. మార్వాడీ సంఘం వారి పూర్తి మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికే ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమంలో సంఘం సభ్యులు బన్సీలాల్, మోహన్‌జీ, సంగ్రం, సురేశ్, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



నాచారం వాకర్స్‌తో కలిసి ప్రచారం చేస్తున్న సాయిజెన్ శేఖర్



చర్లపల్లి డివిజన్, మధుసూదన్‌రెడ్డినగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



రామంతాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత తిప్పని సంపత్‌కుమార్

*మల్లాపూర్, మీర్‌పేట్ డివిజన్‌లలో..*

మల్లాపూర్, నవంబర్ 19 : ముదిరాజుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ముదిరాజుల సంఘం అధ్యక్షుడు చెమ్మ సాయికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన .. కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహిళలు మంగళ హారతులతో లక్ష్మారెడ్డికి స్వాగతం పలికారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటామని అన్నారు.



చిలుకానగర్ ఆర్యవైశ్యుల సమావేశంలో మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి



గుప్తా గార్డెన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి

## ఓట్ల రాజకీయాలు మానుకోవాలి ..

**ఉప్పల్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి**



రామంతాపూర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

రామంతాపూర్, నవంబర్ 19 : ఓట్ల రాజకీయాలు మానుకోవాలని, బీజేపీ మ్యానిఫెస్టో డ్రామాలు కట్టిపెట్టాలని ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామంతాపూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు జూటా మాటలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయన్నారు. బీజేపీ.. ప్రజలను విడదీసే విధంగా, భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా చేస్తున్నాయన్నారు. కార్పొరేట్లకు కొమ్ము గాసే బీజేపీకి మాట్లాడే హక్కు లేదన్నారు. దేశ చరిత్రలో పేరొందిన కాళేశ్వరం ప్రాజెక్టు పై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ పథకాలను అటు, ఇటు మార్చి అధికారంలోకి వస్తే అమలు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చిత్తశుద్ధిలేని హామీలను ప్రజలు విశ్వసించరన్నారు. వైద్యం, వ్యవసాయం, రైతుల సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలుస్తుందన్నారు. బీఆర్ఎస్‌ను విమర్శించే హక్కు బీజేపీ అభ్యర్థి ప్రభాకర్‌కు లేదన్నారు. ప్రభాకర్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, సర్వబాబుయాదవ్, గంధం నాగేశ్వర్‌రావు, సంధ్యారాణి, తిప్పని సంపత్‌కుమార్, ముస్తాక్, బోసాని పవన్‌కుమార్, సూరం శంకర్ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

**బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**

చర్లపల్లి, నవంబర్ 19 : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి చెరువు వద్ద బిహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, గుజరాత్, రాంచీ, ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు నిర్వహించిన ఛట్‌పూజకు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరై సూర్య భగవానుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాచీన పండుగలలో ఒకటైన ఛట్‌పూజ సందర్భంగా చెరువు వద్ద పలు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఛట్‌పూజ కమిటీ సభ్యులు అజయ్‌కుమార్ సింగ్, రాంవిజయ్ యాదవ్, అంజిషా, ఇంద్రజిత్‌సింగ్, కృష్ణాసింగ్, జితేందర్‌కుమార్, విజయ్‌కుమార్, ఉదయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, నాగిళ్ల బాల్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, ఎంకిరాల నర్సింహాలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి

చర్లపల్లి, నవంబర్ 19 : ఏఎస్‌రావునగర్ డివిజన్, డీఏఈ కాలనీలోని అణు ఇంధన కేంద్రీయ విద్యాలయంలోని బాల్య మిత్రులు, పూర్వ విద్యార్థులను ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కలిసి.. కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణు ఇంధన కేంద్రీయ విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్కరు బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులు బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.



అణు ఇంధన కేంద్రీయ విద్యాలయం పూర్వ విద్యార్థులతో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు